

సీతా కల్యాణం

ఫెళ్లున విల్లు విరిగింది.
మిథిలగుండె ఝల్లుమంది.
సిరిహరిని వరించింది.

* * *

పర్జన్య గర్జనవంటి ఆ ఫెళఫెళార్భటికి సమస్త చేతనా ప్రపంచమూ సంభ్రమ చకితమై సమ్మోహితమైపోయింది. భూధరాలు బ్రద్దలయే పెళపెళ భువనభవనం దద్దరిలిపోయింది.

ఆ ఘోర ధనుర్భంగ ధ్వని ధర్మాత్ములకు అభయదమై, అధర్ములకు భయదమై మనోహరంగానూ, ప్రాణహరంగానూ కూడా వినిపించింది. దశదిశాంతాలనూ సోకి ప్రతి ధ్వనించింది.

దూరాన, హిమవత్పర్వతసీమలో తపోనిష్ఠలో ఉన్న భా
వరాముడికి అది హెచ్చరిక అయి వినిపించింది. ధర్మప్రతిష్ఠాపనల
అసుర క్షాత్ర సంహారకుడు భృగుకులతిలకుడి భూమికను క్షాత్రధ
సంహారకుడు రఘుకుల తిలకుడు స్వీకరించే మహత్తర సన్ని
కానికి నేపథ్యగీతమై భాసించింది. భార్గవుడు అధ్వనివిని ముహ
ర్తకాలంపాటు భ్రుకుటిముడిచాడు సాలోచనగా.

మిథిలాధిపుడి సభలోనే దగ్గరగా ఉన్న బ్రహ్మర్షి విశ్వామి
డికి అది విజయభేరిగా వినిపించింది. 'ప్రకృతయాగర్భప్ర
నానికి నాంది ప్రస్తావన చేశావా ప్రభూ!' అనుకున్నా
'దశకంఠ సంహార కాండలో పతాక సన్నివేశం ఆ
యింది' అనుకుని ఆనందించారు దేవతలు.

"మా అన్న!" అనుకున్నాడు లక్ష్మణుడు సగర్వంగా.

"నా ప్రతిజ్ఞ చెల్లింది. భగవంతుడే నాకు అల్లుడౌతున్నాడు" అనుకున్నాడు రాజర్షి జనకుడు తృప్తిగా, సగర్వంగా.

* * *

నీలమేఘ శ్యాముడు రాముడు, తాను విరచిన విల్లును సగౌరవంగా వేదికమీద వుంచి,

గురువుకు నమస్కరించి నిలచాడు.

'కల్యాణమస్తు. (లోక) కల్యాణమస్తు' అన్నాడు గురువర్యుడు విశ్వామిత్రర్షి.

అన్న బలాన్ని తాసెరిగినా, కన్నులారా మనోహర హరధనుర్భంగ దృశ్యాన్ని చూచి ముగ్ధుడు కాకుండా వుండలేక పోయాడు లక్ష్మణుడు. విల్లును చేపట్ట బోవడంలో సొగసు, నిలబెట్టి దక్షిణ పాదాంగుష్ఠానికి దన్ను పెట్టి వంచి. త్రుటిలో అల్లెత్రాడు ఎక్కించడంలో ఒడుపు, సౌలభ్యం, బాణం ఆరోపించడంలో మెలకువ నారిని ఆకర్ణాంతం లాగబోవడంలో చూపిన అంగవిన్యాసం సమ్మోహనకరంగా తోచాయి. అవలీలా మానవ విగ్రహుడుగా గోచరించాడు— 'ఈయన మా అన్నగారు' అనుకున్నాడు లక్ష్మణుడు.

శివ ధనుర్భంగ గర్జనను మించిన జయ ఘోషతో లక్ష్మణుడు ప్రకృతంలోకి వచ్చాడు. రఘుకులానికీ, రాముడికీ, మిధిలా పతికీ, మైథిలికీ జయాలనూ శుభాలనూ ఆకాంక్షిస్తూ వారిని కీర్తిస్తూ అప్పుడే తెప్పరిల్లిన సభికులు చేస్తున్న జయధ్వానాలతో హర్ష ధ్వానాలతో దిక్కులు పిక్కటిలుతున్నాయి. శివుడివిల్లు విరచిన ఈ నల్లటివాడి ఘనతను వందిమాగధులు ఉత్సాహంగా అనర్గళంగా గానం చేస్తున్నారు.. లక్ష్మణుడు సగర్వంగా సభనంతా కలయజూశాడు...

ఎదుట జనక రాజు ఉత్సాహంతో ఉప్పొంగిపోతూ 'రామా! ఇటు రా నాయనా' అన్నాడు. తాను ఒక మెట్టు దిగుతూ.

విశ్వామిత్ర సమేతుడై రఘురాముడు ఒక అడుగు ముందుకు వేసేవరకూ మరోసారి హర్షధ్వానాలు చెలరేగాయి. జరగబోతున్నదేమిటో అందరికీ తెలుసు. జరగబోతున్నది అందరికీ ఆనందకరమైనదని కూడా అందరికీ తెలుసు. మనసులో పదేపదే అనుకొంటున్న ఆమంచిమాట, అనవలసిన మనిషి నోట రాగా చెవులారా వినాలని అంతా చంద్రుడికోసం చాతక పక్షులలా ఎదురు చూస్తున్నారు.



★ సీతా కల్యాణం ★

జనకమహర్షి అంజలి ఘటించాడు. 'పూజ్య విశ్వామిత్రమహర్షీ! మీ శిష్యుడు, నా అనుంగుమిత్రుని పుత్రుడు అయిన ఈ దశరథ రాముని పరాక్రమాన్ని కన్నులారా చూచి ఆనందించాను. అసంభవము అసాధ్యము అనుకున్న ఈ రుద్రధనుర్భంగం మేము ఊహించనంత అద్భుతంగా జరిగింది. నాకు బహిఃప్రాణమైన సీతను వీర్యశుల్క ప్రతిఫలంగా ఇవ్వ సంకల్పించాను. ఇప్పుడు ఈ విధంగా దాశరథిని భర్తగా పొందుతున్న మా జానకి, విదేహ వంశానికే కీర్తిప్రతిష్ఠలు సమకూర్చుతున్నది. ఓ మహర్షీ! ఈ పురుషోత్తముడు రామచంద్రుడికి నేను నా కుమార్తె, సుగుణాలపేటి సీతావధూటిని కన్యాదానం చేయ సంకల్పించాను" అంటూ జానకిని దగ్గరకు తీసుకుని జలకలశం అందుకోబోయాడు జనకమహారాజు.

హర్షధ్వానాలతో మంగళగానాలతో సభ మారుమ్రోగింది.

రామచంద్రుడు ఒక్కమారు విశ్వామిత్ర మహర్షి వంక చూచి వినయంగా తలవంచుకొన్నాడు.

"మా తండ్రిగారి అనుమతిలేనిదే పాణిగ్రహణం సంభావ్యం కాదు గదా" అన్నాయి ఆ రాముడి చూపులు.

"ఔనౌను. ఈ ఆనందోద్వేగ సమయంలో కూడా ఎంతటి సంయమితమయ్యా నీకు" అంది ముహూర్తకాలం పాటు సౌమిత్రి వదనంలో తొంగిచూచిన గౌరవ భావరేఖ.

'అది న్యాయ్యమే. అవశ్యకరణీయమే' అని ఆమోదించింది గురు ...

పరేంగితజ్ఞుల ప్రభువు, జనక రాజర్షికి రామహృదయం అవగతమైంది జనకసుత సీత కూడా ఈ ధర్మాన్ని గ్రహించిందని, ఆమె సొంపలకెంపుల వెలుగులోనే అధరాగ్రాన లీలగా గోచరించి మాయమైన మందహాస రేఖను చూచి రాముడు అవలీలగా గ్రహించాడు.

సభలో హర్షధ్వానాలు స్థిమితపడేవరకు ఈ కర్తవ్య నిదాన, నిర్ణయాలు జరిగిపోయాయి.

* * *

"—కావున ఓ బ్రహ్మజ్ఞానసంపన్నుడా! ఈ శుభవర్తమానాన్ని దశరథమహారాజుకు అందజేసి వారిని ఆహ్వానించడానికై నా మంత్రులను అయోధ్యకు పంప సంకల్పించాను. ఇందుకు తాము అనుమతించవలెను" అన్నాడు జనకమహారాజు.

* * *

జనకనృపతి పురోహితుడు శతానందుడు దారి చూపగా విశ్వామిత్రుడు, రామచంద్రుడు, ఆవెనుక సౌమిత్రి విడిదికి బయలుదేరారు.

ఈసారి దారి వేరు.

తాము మిథిలానగరం వచ్చిన వేళ జనకమహారాజు యాగశాలలో వున్నాడు. ఆహూతులతో నగరం కోలాహలంగా ఉంది. రథాలతో వీధులన్నీ నిండివున్నాయి.

"మహర్షీ మనకు ప్రశాంతమైన స్థలంలో నివాసాన్ని చూడండి" అని రాముడు కోరాడు.

విశ్వామిత్రుడు చూపిన బసలో విడిది చేసిన వేళ, తాము శివ ధనుస్సును చూడ వచ్చిన, మరిద్దరు రాకుమారులు.

"ఆ నల్లనివాడే విల్లువిరచిన రాముడట." అంటున్నారు ఎవరో...

"వాళ్ళు మొత్తం నలుగురన్నదమ్ములు... రాముడివెంట ఉన్న తేజోవంతుడే—"

"వందిమాగధుల స్తుతి పాఠాలు ఇవాళ శ్రుతి మధురంగా, అతి సహజంగా వినిపించాయి సుమీ"

"దాదాపు అతిశయోక్తులు దొరకక అవస్థ పడ్డారట. ఎంత చెప్పినా వాళ్ళకే తృప్తి లేదనుకున్నారు ఇందాక."

"విశ్వామిత్ర మహర్షి శిష్యుని వెంటబెట్టుకు వచ్చాడు. ధనుర్వేదం అంతా ఉపదేశించాడట."

"అయ్యా వందిగారూ—ఇందాక మీరు గానం చేసినపుడు రాముడి పేరుతో ప్రాస వేసిన మిగతా మూడు మాటలూ ఏమిటండీ—"

"అలా వెళ్ళవయ్యా. వెళ్ళి ఆయన ఎదట నిలబడు. మాటలు వాటంతట అవే వస్తాయి. ధారాళమైన కవితాశక్తి అబ్బుతుంది.."

"శతానందులవారి తల్లి అహల్యాదేవికి శాప విముక్తి ప్రసాదించిన రామ పాదాలు అవే. నమస్కరించు నాయనా! నమస్కరించు..."

ఈమాట విన్నపుడు రామపాద మహిమ వల్ల సంభవించిన ఒక రమణీయ సన్నివేశం లక్ష్మణుడి మనసులో మెదసింది.

అహల్యా గౌతమ మహర్షులవద్ద సెలవు తీసుకొని, మిథిలకు ప్రయాణం కొనసాగిస్తూ ఉండగా గంగానదీ తీరాన తామంతా విశ్రమించారు. మరునాడు ఉదయం నదిని దాటడానికి పడవ ఎక్కబోయేవేళ ఈ రామ పాదమే పేచీ తెచ్చిపెట్టింది. పడవవాడు ఒక్క నమస్కారం పెట్టి వెళ్ళిపోబోయాడు.

"ఏమయ్యా గంగ దాటించవా" అన్నారు విశ్వామిత్రుల వారు.

"స్వామీ, మీవెంట ఉన్న ఆ నల్లనాయన పాదధూళి సోకితే రాళ్ళు ఆడవాళ్ళుగా మారుతున్నట్టు విన్నాను బాబూ! నాకున్నదల్లా ఒకటే పడవ. ఇపుడాయన కాలు మోపగానే అది ఇంకో ఆడదిగా మారిపోతే నాగతేం కాను?—నన్ను దయచూడండి" అన్నాడా పడవవాడు గడగడ వణుకుతూ.

అందరికీ నవ్వు వచ్చింది. "భయపడకయ్యా! అలాటిదేమీ జరగదులే" అన్నాడు అన్నగారు నెమ్మదిగా నవ్వుతూ....

"అదుగో తనలో తను నవ్వుకుంటున్నాడే.. అందగాడు. ఆయనే లక్ష్మణుడు. సుమిత్రాదేవి కుమారుడు."

"అపర విష్ణువులా ఉన్న ఆ చిన్నవాడికి ఊర్మిళాదేవినిచ్చి పెళ్లి చేస్తేనో—"

జనవాణి విని ఆనందిస్తున్న సౌమిత్రి ఉలికిపడి, చుట్టూచూసితలవంచుకుని అడుగు చురుకుగా వేసి అన్నకు దగ్గరగా వెళ్ళాడు.

అన్ని కక్ష్యలూ దాటి, సింహద్వారం సమీపించే సరికి రథం ఆయత్తం అయిఉంది. అక్కడ రామదర్శనం కోసం వేచి ఉన్న వేలాది జనులు జయధ్వానాలు చేశారు.

రాముడు అందరికీ నమస్కరించి రథం ఎక్కాడు.

(54 వ పేజి చూడండి)

PAKCO ప్యాకో స్లో-స్పీడ్, కోల్డు స్టార్టింగ్ క్రూడ్ ఆయిల్ ఇంజనులు

—: ప్రత్యేక లక్షణములు :—

* పనిచేయ ప్రారంభించుట తేలిక
* తక్కువ ఇంధన ఖర్చు
* క్రమమైన నడక
* దిట్టమైన నిర్మాణం
* ఎక్కువ మన్నిక
* అద్భుతంగా పనిచేయును
* బాష్-ఫ్యూయల్, ఇంజక్షన్ పరికరములు



మద్రాసు రాష్ట్రం, ఆంధ్ర, మైసూరు, తిరువాన్కూరు, కొచ్చిన్, హైదరాబాద్ రాష్ట్రములకు ఏజెంట్లు:

K. S. SHIVJI & CO.,
(Estd. 1903)

Grams "IAMP"
Phone 3617

పోస్టు బాక్సు నెం. 5, 178-79 బ్రాడ్వే, మద్రాసు-1.

★ (34 వ పేజీ తరువాయి) శ్రీ సీతాకల్యాణం ★

దశరథమహారాజుకు జనకుడి శుభవర్తమానం అందజేయబోయిన దూతలు మూడు పగళ్ళు హుటాహుటిగా ప్రయాణం చేసి అయోధ్య చేరుకొన్నారు. చేరిన వెంటనే రాజదర్శనం సంపాదించారు

తేజస్వి అయిన చక్రవర్తిని చూచి అంజలి ఘటించి తమను పరిచయం చేసుకొన్నారు. ఆ స్నేహమయుడి ప్రియవాక్కులు విని ధైర్యం తెచ్చుకొని మాట్లాడారు. రామలక్ష్మణుల క్షేమం తెలిపారు. శివచాప ఖండనోదంతాన్ని విన్నవించారు. జనక మహర్షి హృదయాన్ని, కల్యాణ సంకల్పాన్ని నివేదించారు.

దశరథమహారాజు సంతోషంతో ఉప్పొంగిపోయాడు. తమ ఉపాధ్యాయులు వసిష్ఠవామదేవుల ఆమోదంతో, మర్నాడే మిథిలకు ప్రయాణం కావాలని నిశ్చయించాడు.

ధనకనవస్తువాహనాలతో ప్రయాణానికి సర్వం సిద్ధమైంది. వసిష్ఠుడు, వామదేవుడు, జాబాలి, కాశ్యపుడు, దీర్ఘాయుష్మంతుడు మార్కండేయుడు, కాత్యాయనుడు మొదలగువారు ముందు నడువగా దశరథ మహారాజు భరతశత్రుఘ్నులతో, భార్యలతో ఇతర బంధుమిత్రులతో నాలుగు పగళ్లు ప్రయాణంచేసి మిథిలాపురి చేరుకొన్నాడు.

ఈ సప్తాహాలూ రామలక్ష్మణులు పుణ్యకథా శ్రవణంతో, శ్రుతకథా పునశ్చరణంతో కాలక్షేపం చేశారు. విశ్వామిత్రుడివెంట నిత్యమూ యాగశాలకు వెళ్ళి అక్కడికి వచ్చిన ఋషులను దర్శించి సద్గోష్ఠి నెరపారు. విడిదిలో ఉన్నపుడు, సిద్ధాశ్రమం నుండి తాము మిథిలకు సాగించిన ప్రయాణంలో రాత్రివేళల విశ్వామిత్ర మహర్షి చెప్పిన గాథను—కుశవంశీయులకథ, గంగావతరణం, కుమారసంభవం, సాగరచరితం, సముద్రమథనం మొదలైన వాటిని చర్చించి లోకవృత్తాన్ని అతిలోక వృత్తాన్ని ఆకళింపు చేసుకొన్నారు.

దానవులను సంహరించి సాధుజనులను సంరక్షించడానికి శ్రీమహావిష్ణువు ఎత్తిన అవతారాల కథలు చెప్పుకొన్నారు.

అక్కడ జనకరాజు అంతఃపురంలో కూడా ఈ యేడురోజులూ పుణ్యకథలే వినిపించాయి. అక్కడ పుణ్యకథా నాయకుడు ఒకడే. పురుషోత్తముడు రాముడు. చెలులూ చెల్లెళ్ళూ కూడా జానకికి ముప్పొద్దులా రామకథలే చెప్పారు. చెప్పిన కొద్దీ ఊరేవి; ఊరినకొద్దీ ఊరించేవి.

* * *

దశరథ మహారాజు వస్తున్నాడన్న వార్త రాగానే జనకుడు ఉపాధ్యాయ, మంత్రి, పరివార సమేతుడై కాబోయే వియ్యంకుడు అయోధ్యానగర చక్రవర్తికి ఎదురేగి స్వాగతం చెప్పాడు. వారందరినీ యజ్ఞశాలకు తీసుకువచ్చి మర్యాదలు చేశాడు.

"ఓ రాజా! తాము మా భూమికి రావడము నా భాగ్యము. వసిష్ఠాది మహర్షులంతా కూడా ఈ శుభకార్య సందర్భంగానైనా ఇటు రావడము నా సుకృత ఫలమునే తలుస్తున్నాను. ఓ రాజా! రామచంద్రుడి పరాక్రమ విభవం తామూ మేమూకూడా గర్వించ వలసినది. రఘువంశము వారితో ఈవిధంగా మేము వియ్యమాడుతున్నందువల్ల మావంశ ప్రతిష్ఠ ఇనుమడిస్తున్నది. రేపు యాగం సమాప్తంకాగానే, వసిష్ఠ విశ్వామిత్రాది మహర్షుల ఆశీర్వచనంతో తమ ఆమోదంతో సీతారాముల కల్యాణం జరిపించవలెనని సంకల్పించాను" అన్నాడు జనకుడు.

దశరథుడు మహదానందహాసం చేశాడు.

"రాజర్షీ! ఇపుడు దాతలు తాము. అందువల్ల దానము మీ సంకల్పం ప్రకారం ఉంటుంది. తాము ఏమిఇస్తామన్నా ఎప్పుడు ఇస్తామన్నా, అందుకోవడమే మావంతు" అన్నడాయన.

ఈ ప్రియవచనానికి జనకరాజర్షి, అక్కడి పెద్దలూ అంతా ఎంతో సంతోషించారు.

ఆరాత్రి దశరథుడు సూర్యచంద్రుల వంటి పుత్రులిద్దరినీ తనవద్ద కూర్చోబెట్టుకొని, వారి వనజీవన యాత్రా విశేషాలను గుచ్చి గుచ్చి అడిగి తెలుసుకొన్నాడు. సద్గుణనిధి రాముడు వినమ్రతతో స్వీయ ప్రతాపాన్ని ప్రస్తావించిన సందర్భాలలో తండ్రి, తన చిన్న కుమారుడివంక చూచేవాడు. లక్ష్మణుడు నవ్వి, ఆయా విశేషాలను, అన్నగారి ప్రజ్ఞా ప్రాభవాలను మహోత్సాహంతో వర్ణించి చెప్పేవాడు.

ఈవిధంగా ఆరాత్రి ఉత్సాహవంతంగా గడచిపోయింది.

* * *

మరునాడు యజ్ఞకాండ నిర్ణీత ప్రకారం పూర్తికాగానే, జనకుడు సాంకాశ్య నగరములో వున్న తన తమ్ముడు కుశధ్వజుడిని పిలిపించాడు. ఆయన రాగానే ఉపాధ్యాయ సమేతుడై కొలువు తీరాడు. వివాహముహూర్తం నిర్ణయించ నిశ్చయించి అంగుళి దశరథ మహారాజునూ, వసిష్ఠ, విశ్వామిత్రులనూ ఆహ్వానించ వలసిందిగా తన మంత్రి సుదామునుణ్ణి పంపించాడు.

పురోహితులూ, హితులూ, పుత్రులూ వెంటరాగా దశరథుడు జనక సదనానికి వెళ్లాడు. స్వాగతాది మర్యాదల అనంతరము ఇక్ష్వాకుల కులగురువు, దైవము అయిన వసిష్ఠ మహర్షి, ఇక్ష్వాకువంశ సంభవాన్ని, ఆ వంశానికీ, వారేలిన నేలకూ కూడా కీర్తి ప్రతిష్ఠలు చేకూర్చిన రాజుల రారాజుల చరిత్రను వివరించాడు.

"జనక చక్రవర్తీ! ఇక్ష్వాకు వంశీయులంతా మహా పరాక్రమవంతులు. పరమ ధార్మికులు. నీవు వీరితో వియ్యమందడం అందరికీ హర్షం కలిగిస్తుంది. ద్యుతిమంతులు ధృతిమంతులు అయిన మా రామలక్ష్మణులకు మీ రామలు సీత, ఊర్మిళలు అన్ని విధాలా ఈడూ జోడూ అయినవారు" అని వసిష్ఠ మహర్షి చెప్పాడు.

అప్పుడు జనకరాజర్షి వసిష్ఠుడికి వందనం చేసి, తనవంశం చరిత్రను విపులంగా విన్నవించాడు.

"మహర్షీ! సీత దేవకన్య. శివధనుస్సును ఎక్కుపెట్టిన మహావీరునికే ఆమెను ఇచ్చి వివాహం చేయాలన్న నా సంకల్పం నెరవేరింది. ఇపుడు తాము, నా రెండవ కుమార్తె ఊర్మిళను లక్ష్మణుడికి ఇవ్వవలెనని హితవు చెప్పారు. మీ మాటను శిరసావహించి, మనసా ఆ ప్రకారమే ఊర్మిళా లక్ష్మణులకు కూడా వివాహం చేస్తాను." అన్నాడు జనకుడు. ఆ విధంగా చెప్పి ముహూర్త నిర్ణయానికి ఉపాధ్యాయులను సంప్రతించాడు.

చిన్న కుమారుడి వంక వాత్సల్యముతో చూస్తూన్న దశరథ మహారాజును చూచి "ఓ రాజా! తాము రామలక్ష్మణుల వివాహాలకు నాందీకార్యాలను జరిపించాలి. ఈ రోజు మఘా నక్షత్రము. ఎల్లుండి ఉత్తర ఫల్గునీ నక్షత్రం వివాహానికి శుభప్రదమైన వేళ." అన్నాడు జనకుడు.

వసిష్ఠుడూ, విశ్వామిత్రుడూ ఈ వ్యవధిలో పరస్పరం సంప్రదించుకొని ఒక తీర్మానానికి రావడం లక్ష్మణుడు గమనించాడు. వారికి తోచిన ఊహను అతడు ఊహించుకుని ఆనందించాడు. క్రీగంట రాముడివంక చూచి, 'నవ్వు ఎందుకు' అన్న అన్నగారి చూపు మాచి తలవంచుకొన్నాడు...

"నేనూ విశ్వామిత్రులూ ఆలోచించిన విషయం ఒకటి ఉంది" అంటున్నారు వసిష్ఠులవారు.

పరేంగితజ్ఞుడు జనకుడు తత్క్షణం తన

తమ్ముడు కుశధ్వజుడివంక సాభిప్రాయంగా చూచాడు.

“జనకరాజా. నీ సోదరుడు కుశధ్వజుడు వీరుడు. ధార్మికుడు. ఆయన కూడా, మీతో పాటుగా రఘువంశీయులతో వియ్యమాడడం అన్ని విధాలా సమంజసమైనది. కుశధ్వజుడి కుమార్తెలు మాండవీ శ్రుతకీర్తులు ఇద్దరూ అసమాన లావణ్యాలు. రామానుజులైన భరత శత్రుఘ్నులు ఇద్దరూ పరాక్రమశాలులు. తేజోవంతులు. వీరిక అన్ని విధాలా యోగ్యులైన వరులు. వీరిని వారికి వరిస్తున్నాము. దిక్పాలకులవంటి దాశరథులు నలుగురికీ మీ అన్నదమ్ములిద్దరూ మీ మీ కుమార్తెలను ఇచ్చి వివాహంచేసి మీ రెండు వంశాలవారు బాంధవ్యం కలుపుకోవడం శుభప్రదం” అన్నాడు వసిష్ఠుడు.

జనక మహారాజు, కుశధ్వజుడూ ఈ విషయం ఆలోచించి, వెంటనే ఆమోదించారు.

మహర్షులకు అంజలి ఘటించారు. “మీ ఆజ్ఞ మాకు కల్యాణప్రదమైనది. సంతోషంగా మేము శిరసా వహిస్తున్నాము. ఎల్లుండి ఉత్తర ఫల్గునీ నక్షత్రం. ఒక్క ముహూర్తంలోనే నలుగురి వివాహాలూ జరగాలని మేముకోరుతున్నాము”అన్నారు.

వసిష్ఠ విశ్వామిత్రులూ, శతనందాది విప్రవరులూ ఈ వాక్యాన్ని ఆమోదించారు. లోకోత్తరమైన ఈ కల్యాణ సంకల్పాన్ని శ్లాఘించారు.

* * *

జనక మహారాజు, కల్యాణ వార్తను తెలుపుతూ శుభ పత్రికలు నలుమూలలకూ పంపాడు. దేశం నలుదిశలా ఈ వార్త ప్రకచేయించాడు. పౌర్ణమినాటి సముద్రంలా దేశంలో ఉత్సాహం పొంగి పరవళ్ళు తొక్కింది. వెన్నెలలా సంతోషం వెల్లివిరిసింది. రామచంద్రుడి కీర్తిలా దశదిశలా వ్యాపించింది.

అతిశయోక్తులను అతి సామాన్య పదాల స్థాయికి దించే స్థాయిలో వాడవాడలా వీధి వీధులా అలంకరణలు జరిగాయి. మిథిలా నగరమే ఒక విశాలమైన వివాహ వేదికలా శోభాయమానంగా భాసించింది.

దశరథమహారాజు పుత్రుల వివాహానికి నాందీకాండనంతా శాస్త్రోక్తంగా జరిపించాడు. ఆరోగ్యవంతాలైన నాలుగు లక్షల గోవులను తెప్పించి వాటి కొమ్ములకు బంగారు తొడుగులు వేయించాడు. పాలు పిండుకోవడానికి కంచుపాత్రలు సమకూర్చి, వత్సాలు సహా, ఆ ధేనువులను, విశేషంగా ధనాన్ని దానం చేశాడు. ఉత్తరఫల్గునీ నక్షత్ర దివసోదయాన, విజయ ముహూర్తంలో పుత్రకళత్ర బంధుమిత్రులతో బయలుదేరి, వసిష్ఠాది మహర్షులను ముందుంచుకొని మంగళవాద్యాలతో భేరీ తూర్యనాదాలతో జయదుందుభిధ్వానాలతో వైభవంగా జనక మహారాజు యజ్ఞవాటికకు చేరాడు. మంగళస్నానాలాచరించి, శ్రేష్ఠ మణిభూషణాలతో అలంకరించుకొని, కల్యాణ కంకణ ధారణచేసిన రామలక్ష్మణ భరతశత్రుఘ్నులు నలుగురూ తండ్రి కిరువంకలాచేరి, బ్రహ్మదేవుడిని సేవిస్తున్న దిక్పాలకులవలె, విభవాన్ని ఇనుమడింప చేసున్న సుగుణాలవలె నిలచారు.

వసిష్ఠుడు యాగశాలలోకి వెళ్ళి, పెళ్ళి కుమారులు తరలివచ్చారనీ, దశరథమహారాజు కన్యాదాతరాకకై ఎగురుచూస్తున్నాడని జనకుని హెచ్చరిక చేశాడు.

జనక చక్రవర్తి సరసదరహాసంతో, ‘ఓ పూజ్యుడా! ఇదేమి రాయబారము’ అన్నాడు. “దశరథమహారాజుకు ఈ సీమలో అడ్డేమిటి? ఆయన ఒకరి అజ్ఞకోసం ఆగడమేమిటి! ఈ రాజ్యం ఆయనది కాదా. ఇంకా ఆలస్యమెందుకు. నా కన్యలు నలుగురూ, ఇదుగో అలంకృతలై, దీపశిఖలవలె వేదికవద్ద కూర్చొని ఉన్నారు. వారిని వెంటనే తీసుకురండి” అన్నాడాయన.

అప్పుడు వసిష్ఠుడు దశరథమహారాజును, పెళ్ళికొడుకులను, ఋషులనూ, వివాహ వేదిక వద్దకు తీసుకువచ్చాడు.

పచ్చని కొబ్బరిఆకులతో వేసిన చక్కని విశాలమైన పందిరి క్రింద శాస్త్రోక్తమైన వివాహ వేదిక నిర్మించి ఉంది రంగవల్లులతో అందంగా తీర్చిదిద్ది ఉంది. గంధపుష్పాదులతో, నవాంకురాలతో అలంకరించిన బంగారూ పాలికలూ, నానావర్ణ రంజితాలు అయిన కుంభాలూ, ధూపదీపాలు అమర్చే స్తంభాలూ, శంఖాలవంటి చిత్రవిచిత్ర రూపాలలో ఉన్న కలశాలూ, ఇంకా అర్ఘ్యజలం, అక్షతలూ, పేలాలూ ఉంచిన రకరకాల పళ్ళేరాలూ ఆవేదిక చుట్టూ అందంగా అమర్చారు, ఇవి కాక, అక్కడ కూర్చున్న మహర్షులవల్ల ఆ వేదిక తేజోవంతంగానూ, చుట్టూ చేరిన వారి ఆనందోత్సాహాలతో కల్యాణశోభాయమానంగానూ రాజిల్లింది.

జనక మహారాజు ప్రార్థన పురస్కరించుకొని వసిష్ఠుడు విశ్వామిత్ర శతానందోపాధ్యాయులను ముందుంచుకొని వివాహకాండ ఆరంభించాడు. వేదిక మధ్య అగ్నిహోత్రాన్ని ఏర్పరచాడు. శాస్త్రవిహితంగా దర్భలు పరచాడు. సమంత్రకంగా హోమం చేశాడు. అప్పుడు జనకుడు లేచి సీత వంక చూశాడు. మధుపర్కాలు ధరించి మనోజ్ఞ భూషణాలతో అలంకరించుకొన్న జానకి, వేదంలా మహద్వంతమైన, వెన్నెలవలె తెల్లనైన, ప్రియవచనంవలె మధురమైన మందహాసం చల్లగా ప్రసరిస్తూ సాక్షాన్మహాలక్ష్మిలా గోచరించింది.

సుహాసిని సీతను జనకుడు అగ్నిహోత్రం వద్దకు తీసుకువచ్చాడు. ఆపైన రామచంద్రుడిని ఆహ్వానించాడు.

అక్కడ నీలమేఘ శ్యాముడు, రాముడు అగ్నిహోత్రకాంతులలో అద్భుతుడై గోచరించాడు. పురుషోత్తముడై ప్రకాశించాడు. సాక్షాత్పరాత్పరుడే నిలచాడనిపించాడు. ఆయనను కన్నతండ్రి దశరథుడు, కన్నెనిస్తున్న జనకుడూ, విద్య ప్రసాదించిన విశ్వామిత్రుడు, కులపతి వసిష్ఠుడూ అతని అనుంగు సోదరుడు లక్ష్మణుడూ కూడా ఆ నల్లని పెళ్ళికొడుకులో అద్వితీయమైన తేజాన్ని దర్శించి ముహూర్తకాలంపాటు విభ్రాంతులై కర్తవ్య జ్ఞానం కోల్పోయారు. ఏకకాలంలో అత్యంత దర్శనీయుడుగానూ, సత్యంవలె దుర్నిరీక్ష్యుడుగానూ ప్రకాశించిన లోకైకవిగ్రహుడని చూచి, చూడలేకా గ్రహించలేకా అనుభవైక వేద్యమైన ఆనందస్థితిని అందుకున్నారు. క్షణం తరువాత, ఈ లోకోత్తరుడే లోకకల్యాణ కార్యక్రమంలో తామీ భూమికలు నిర్వహిస్తున్నాగన్న తలపు రాగానే వారందరికీ శరీరాలు పులకలెత్తాయి.

* * *

కమలపత్రేక్షణుడు రాముడు మధుమధుర మందహాసం చేశాడు.

ముహూర్తం మించిపోతూందని గ్రహించి జనక మహారాజు జలకలశం పైకెత్తాడు.

“ఇయం సీతా—” అన్నాడాయన సముద్ర గంభీర స్వరంతో.

కమలలోచనాలు,పద్మదళాయితాక్షివంక చూశాయి.

జనకుని సరసత్వం లక్ష్మణునికి ఆహ్లాదం కలిగించింది. “ఇదేనయ్యా సీత నీవు సిద్ధాశ్రమంనుండి మిథిల వచ్చేదాకా, శివధనుర్భంగం చేసిన ముహూర్తంనుండి ఈ శుభ ఘడియదాకా, ఎప్పుడు చూస్తానని ఆరాట

కల్లికోట కాలేజి లాటరీ

(K. C. చారిటీసు ఫండు) బరంపురం.

ఫస్టుప్రయిజు రు 55,000/-లు

టిక్కట్టు 1కి రు 1-0-0 పోస్టేజి సహా

ఒకేసారి 5 టిక్కట్లు కొనువారికి రు. 4-50 న. పై॥ లకే యివ్వబడును. మావద్ద ముగింపు తేది 20-5-59 టిక్కట్లు విక్రయించువారికి ఆకర్షనీయమైన కమీషనుతో ఫారములు సప్లయిచేయబడును.

ఉత్తరాలు, మని ఆర్డర్లు యీ దిగువ అడ్రసుకు పంప ప్రార్థన.

S. సుభద్రయ్య

కాకినాడ.



వీధి గాయకుడు

చిత్రకారుడు : ఎమ్. రెడ్డెప్పనాయుడు

(మద్రాసు, స్కూల్ ఆఫ్ ఆర్ట్సు సీనియర్ విద్యార్థుల సంఘంవారు ఇటీవల ప్రదర్శించిన చిత్రాలలోనిది)

[illegible] కల్యాణం ★

వడుతున్న సీత యిదేనయ్యా" అంటున్నది జనకుడి వాక్యం.

"—మమ సుతా" అన్నాడు కన్యాదాత.

'కన్య ఘనతకు ఆ ఒక్క ముక్క చాలు గదా - జనకసుత కావడం' అనుకున్నారు సదస్యులంతా.

'లక్ష్మీదేవిని శ్రీ మహావిష్ణువుకు ఇవ్వగలుగుతున్న భాగ్యశాలి' అనుకున్నారు.

జ్ఞాని జనకుడు మాత్రం తన భూమిక గురించి గురభిప్రాయపడలేదు. "మా లక్ష్మి సాక్షాత్తూ మహాలక్ష్మి. ఈమెను నీకు ఒకరివ్వడం ఏమిటి. నీవే గ్రహించాలి" అని ధ్వనించిం దాయన ఉచ్చరించిన 'పాణీ గృహ్ణీష్వ పాణినా' అన్న వాక్యార్థం; అందరి హృదయాలలోనూ

ఆపైన, మామగారుగా ఒప్పగించి, దీవించాడు, "నాయనా రామా! నా కూతురు నీకిక సహ ధర్మ చారిణి. నీవెంట నీ నీడలా ఉంటుంది. ఈమె చేతిని పట్టుకో. నీకు శుభం అవుతుంది" అంటూ సమంత్రకంగా శ్రీరాముడి చేతిలో నీళ్లు వదలాడు జనకుడు.

మంగళవాద్యాలు మిన్నంటాయి; మింట దేవదుందుభులు మ్రోగాయి. పందిరి శుభాక్షతలు కురిసింది. ఆకాశం దివ్యాక్షతలను కురిసింది. దివి, భువీ కూడా ఒకటై దంపతులను దీవించాయి.

లోకమంతా హర్ష పులకాంకితంఅయింది.

*   *   *

జనకుడు వెంటనే లక్ష్మణుడిని పిలిచాడు. "నాయనా లక్ష్మణా! నీకు శుభమవుతుంది. వెంటనేవచ్చి, ఇదిగో మా ఊర్మిళ చేతిని చేబట్టు...... ఓ రఘునందనా! భరతుడా. నీవుమాండవి కరాన్ని పరిగ్రహించు. మహాబాహూ! శత్రుఘ్నా నీవు శ్రుతకీర్తి హస్తాన్ని పట్టుకో. ఓ రఘుకులదీపకులారా! మీరంతా ఇపుడు అగ్నిసాక్షిగా గ్రహిస్తున్న ఈ మీ భార్యలతో సౌమ్యులై ధర్మపథం తప్పక చరించవలసింది" అన్నాడు.

శ్రీ రామలక్ష్మణ భరతశత్రుఘ్నులు నలుగురూ సీత ఊర్మిళ మాండవీ శ్రుతకీర్తుల చేతులు పట్టుకొని అగ్నికి, వివాహ వేదికకు, చక్రవర్తులిద్దరికీ, మహర్షులందరికీ ప్రదక్షిణం చేశారు. వారికి నమస్కరించారు. పిమ్మట వేదికపై కూర్చున్నారు. తిరిగి శాస్త్రోక్తంగా కన్యాదాన, పరిగ్రహణాదికాలు జరిగాయి.

ఆ వరవధూవరులు చేతులుపట్టుకొని మూమ్మారు అగ్నికి ప్రదక్షిణంచేసి వందనమాచరించారు. మంగళాశీర్వచనఘోషతో, భువీదివీ ప్రతిధ్వనించాయి. దేవతలు పూలవాన కురిపించారు. గంధర్వులు స్పృహణీయమైన మాధుర్యాన్నంతా గానంలోకి అనువదించి భువికిదించారు. అప్సరసలు ఆనందాతిశయంతో నర్తించారు.

విజయ దుందుభులు, తూర్య నాదాలు మరొకమారు దశదిశలా మారుమ్రోగాయి.

రఘురాముడు, తన దక్షిణ హస్తంతో సీతావధూటి పాణి పల్లవాన్ని మృదువుగా అదిమాడు.

అపరమకల్యాణి మందహాసం సిగ్గుదొంతరలలో అందంగా కలసిపోయింది. సీతారాముల మధ్య ఆక్షణార్థంలో జరిగిన ఈ రహస్య మధురసరాగవృత్తం, నేటికీ వధూవరకర కమలాలలో పునఃపునరావృతం అవుతునే ఉంది. లోకమంతటా పాణిగ్రహణ మధుర క్షణాల వేళ వధూవరులంతా సీతారాముల ఈఅనురాగాన్ని ప్రస్తరిస్తూవారిని స్మరిస్తూ తరిస్తూ ఉన్నారు. ★

—సి. వి. విజయలక్ష్మి

ఎవరు గొప్ప?

భారతంలో మొదటి రెండున్నర పర్వాలమీద ఈగవాలనివ్వని ఒక కవికీ, చివరి పదిహేను పర్వాలను చివరినుంచి మొదటికి అప్పచెప్పగల ఇంకో కవికీ ఒకసారి రాయలవారి ఆస్థానంలో పెద్ద మాట్లాట జరిగింది.

"నన్నయగారి గొప్పదనాన్ని నా చేతికర్రతో నిరూపించగలను"అన్నాడు మొదటాయన.

"ఆ చేతికర్రతోనే తిక్కనగారి గొప్పదనాన్ని ఋజువు చేస్తాను"అన్నాడు రెండో కవి.

రాయలవారు ఆ కవు లిద్దర్నీ విడదీసి పెద్దనగార్ని అడిగారు తీర్పు చెప్పమని. పెద్దనగారు చిరునవ్వు నవ్వుతూ "ఏం చెప్పగలను? నేను ఉభయ కవి మిత్రుణ్ణి" అన్నారు.